హైదరాబాద్ వార్త





అలయ్ బలయ్

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బుధవారం అలయ్ బలయ్ కార్యక్రమంలో డోలు వాయిస్తున్న హరియానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

## కలిసి కట్టుగా పని చేయండి

అల్వాల్, అక్టోబరు 25 ప్రభాతవార్త: సమన్వయంతో కలిసి కట్టుగా పని చేయాలని ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం వెంకటాపురం డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్తలు సమావేశం స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ అధ్యక్షతన జరిగింది. మూడవ సారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని నందికంటి స్పష్టం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సాధించిన విషయాన్ని ప్రజలు గుర్తించారని పేర్కొ న్నారు. ప్రజా సంక్షేమ ఫలాలు అర్హులు అందరికి అందాయని వివరించారు. నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనీల్ కిషోర్, ప్రభాకర్, సంతోష్, వసుందర, స్వప్న, రమాదేవి పాల్గొన్నారు.

# విందు రాజకీయాలు

- ✦ గ్రేటర్‌లో ఊపందుకున్న రాజకీయ పసందు
- ✦ సంఘాలు, కాలనీ అసోషియేషన్లకు దావత్‌లు
- ✦ తమకు అనుకూలంగా తీర్మానాలు
- ✦ ప్రత్యేక టీమ్‌ల ద్వారా నిర్వహణకు ఏర్పాట్లు



హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల సంగ్రామం ఊపందుకుంది. ప్రచారానికే పరిమితం కాకుండా గ్రేటర్ వ్యాప్తంగా మందు, విందు రాజకీయాలు అప్పుడే షురూఅయ్యాయి. గతంలో ఎన్నికలకు 15రోజుల ముందు మందు, విందు రాజకీయాలు మొదలయ్యేవి. కానీ ఈసారి మందు రాజజకీయాలు కూడా ముందుగానే జరుగుతున్నాయి. నాయకులు తమ నియోజకవర్గంలోని ప్రధాన కాలనీలు, బస్తీల్లో ఉండే కులసంఘాలు, యువజన సంఘాలను ప్రలోభాలకు గురి చేసేందుకు అప్పుడే మందు,విందురాజకీయాలకు తెరలేపారు. టికెట్లు ఖరారైన వారితో పాటు ఆశావాహులు కూడా ఇప్పటినుండే కులసంఘాలు, యువతను దగ్గర చేసకునేందుకు విందులు ఏర్పాటు చేస్తున్నారు. ఓవైపు ప్రచారం జోరుగా సాగుతుండగా మరోవైపు విందు రాజకీయాలు కూడా ప్రారంభం కావడంతో కాలనీల్లో సందడి నెలకొంది. అభ్యర్థులు,టికెట్ ఆశిస్తున్న వాళ్ల ఎన్నికల సెగ రాజేస్తున్నారు. ఖర్చుకు వెనకాడకుండా విందులు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసినా ఇబ్బంది రాకుండా జాగ్రత్తపడుతున్నారు. దొడ్డిదారిన అన్ని ఏర్పాట్లు చేసుకుని ఓటర్లను ఆకర్షించేలా ప్రత్యేకంగా టీమ్‌లను నియమించుకుంటున్నారు.

**టికెట్ ఖరారు కాకున్నా..** ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లు ఖరారయ్యాయి. కాంగ్రెస్,బిజెపి నుంచి కొందరికే టికెట్లు ఖరారయ్యాయి. టికెట్లు ఖరారైనవారితోపాటు ఆశావహులు కూడా ఇప్పటినుండే బస్తీల్లోని కులసంఘాలు, యువజన సంఘాలు అలాగే వివిధ కాలనీల్లోని అసోసియేషన్లను కలిసి వారిని దగ్గర చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు రాకుం డా పుట్టినరోజు వంటి కార ణాలతో విందును ఏర్పాటు చేస్తున్నారు. కాలనీలు, బస్తీల్లోని కొందరు పెద్దమనుషులను ఎంపిక చేసకుని వారితో మాట్లాడి వారిద్వారా మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. యువజన సంఘాల నాయకులు నిత్యం మందు,విందులకోసం నేతలవెంట తిరుగుతున్నారు. దీంతో మద్యం ప్రియులకు పండుగలా మారాయి. కొంత మంది అభ్యర్థులు మరో అడుగు ముందుకేసి ఆకాలనీల్లోని ప్రజలతో తీర్మాణాలతో పాటు ప్రమాణాలు కూడా చేయిస్తున్నట్లు సమాచారం. మాట మార్చకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈకొత్తప్రయేగాలకు అభ్యర్థులు శ్రీకారం చుట్టారన్న గుసగులు వినిపిస్తున్నాయి.మందు సరఫరా చేసేందుకు ఇప్పటికే కొందరు నేతలు మద్యం షాపుల యాజమాన్యాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఎన్నికలకు సమయం ఉన్నందున ప్రస్తుతానికి కొద్దిమొత్తంలో సరఫరా చేసి ఎన్నికల సమయానికి కావలసిన మద్యం సిద్దంగా ఉండాలనే ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తుంది.

# మాజీ ఎమ్మెల్యేపై.. ఎమ్మెల్యే దాడి

- ➢ కుత్బుల్లాపూర్‌లో ఓ టీవీ లైవ్‌లో రసాభాసగా మారిన డిబేట్
- ➢ కూన శ్రీశైలంగౌడ్‌పై కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద దాడి
- ➢ కుత్బుల్లాపూర్‌లో గెలుపు ఎవరిదీ.. ? డిబేట్ నిర్వహించిన టీవీ ఛానెల్
- ➢ 130 డివిజన్ సురారం రాంలీలా మైదానంలో రసాభాసగా మారిన డిబేట్

జీడిమెట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్‌లో ఒక టీవీ నిర్వహించిన గెలుపు ఎవరిదీ? అనే కార్యక్రమం రసాభాసగా మారింది. కూన శ్రీశైలం గౌడ్ ప్రజా సమస్యలపై అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే వివేకానంద సమాధానం చెప్పలేక ఆయనపై దాడి చేశాడు. ప్రజలు చూస్తుండగానే ఎమ్మెల్యే వివేకానంద కూన శ్రీశైలం గౌడ్ గొంతు పట్టుకుని, విచక్షణారహితంగా ప్రవర్తించారు. ఇరు పార్టీ కార్యకర్తలు సహనం కోల్పోయి ఒక్కసారిగా స్టేజీపైకి వచ్చి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. బుధవారం ప్రజా సమస్యలపై ఓ టీవీ ఛానల్ బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులతో ఓపెన్ డిబేట్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులు ఈ షోలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జరగుతున్న చర్చలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన భూకబ్జాల విషయంలో బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్, బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌లకు మాట మాట పెరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ భూముల కబ్జాల పర్వం ఎక్కువైందని బిజెపి అభ్యర్థి ఆరోపించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వందల ఎకరాలు కబ్జాలు అయ్యాయని విమర్శించారు. ఒక్కసారిగా సహనం కోల్పోయిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద శ్రీశైలంగౌడ్‌పై విచక్షణారహితంగా దాడి చేశాడు. దాడి అనంతరం గొంతు నులిమి గాయపరిచారు. ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న టీవీ యాంకర్స్, పోలీసుల వారిస్తున్న వినకుండా దాడికి దిగడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్, బిజెపి వర్గాలకు చెందిన నేతలు ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. పోలీసులు కలుగ చేసుకుని ఇరువురు అభ్యర్థుల అనుచరులను చెదరగొట్టారు. డిబేట్‌లో రాజుకున్న ఈ గొడవ ఎంతవరకు దారి తీస్తుందో, ఏ పరిణామాలను కలిగిస్తుందో అనే ఆందోళనలో ఇరు పార్టీలకు చెందిన సామాన్య కార్యకర్తలు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## మొబైల్ స్నాచర్లను పట్టుకున్న పోలీసులను నగదు రివార్డు



కానిస్టేబుల్ నరేష్ హోంగార్డు ప్రమోద్‌కుమార్‌కు నగదు రివార్డు అందజేస్తున్న డీసీపీ సునీల్ దత్

తార్నాక, అక్టోబర్ 25 ప్రభాతవార్త: మొబైల్ స్నాచర్లను వెంబడించి పట్టుకున్న ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులకు నగర పోలీస్ కమీషనర్ రివార్డు ప్రకటించారు. ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిన్ ఎస్సైసాల్వేరు మల్లేశం కథనం ప్రకారం. మియాపూర్‌కు చెందిన అన్సూ యాదవ్ బుధవారం రాత్రి తార్నాక చౌరస్తాలో ఉన్న కొండపోచమ్మ వైన్స్ వద్ద ఫోన్ మాట్లాడుతుండగా జవహార్‌నగర్‌కు చెందిన షేక్ అస్‌రఫ్(23), కీసర బండ్లగూడకు చెందిన తూడం మహేష్ (19)లు సికింద్రాబాద్‌కు ఎలా వెళ్లాలని అడిగారు. ఆ వెంటనే అన్సూయాదవ్ సల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. అదే ప్రాంతంలో పెట్రోలింగ్ డిట్యూటీలో ఉన్నా కానిస్టేబుల్ నరేష్, హోంగార్డు ప్రమోద్‌లు విషయం తెలుసుకొని వెంటనే వారిని వెంబడించి ఒకరిని పట్టుకున్నారు. మరోకడు పారిపోగా అతనిని కూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నగర పోలీస్ కమీషనర్ హోంగార్డు, కానిస్టేబుల్‌కు రివార్డు ప్రకటించగా ఈస్ట్‌జోన్ డీసీపీ సునిల్ దత్ వారికి నగదు రివార్డు అందజేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కూరగాయల పరిశోధన స్థానం కొత్త భవనం ప్రారంభం



కూరగాయల పరిశోధన స్థానం కొత్త భవనాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఛాన్సలర్ డాక్టర్.నీరజ ప్రభాకర్

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త : రాజేంద్రనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల పరిశోధన స్థానం,శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం భవనాన్ని బుధవారం విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్ డాక్టర్.నీరజ ప్రభాకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్,పరిశోధన విభాగం అధిపతి డాక్టర్. భగవాన్, విశ్వ విద్యాయలం అధికారి డాక్టర్.రాజశేఖర్,దక్షిణ తెలంగాణ వాతావరణ మండలి అధిపతి డా.టి.సురేష్, కూర గాయల పరిశోధన స్థానం అధిపతి డా.అనిత కుమారి,డా.లక్ష్మీ నారాయణ, డా. ప్రశాంత్, కూరగాయన పరిశోధన స్థానం సిబ్బంది పాల్గొన్నారు.

### సిఎం వ్యక్తిగత కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డికి మాతృవియోగం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 25, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసి ఆర్ పర్సనల్ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల స్వర్గ స్తులైనారు. విషయాన్ని తెలు సు కున్న రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జా నంపల్లి పురందరెడ్డి మాతృవియోగం చెందిన రాజశేఖర్‌రెడ్డి స్వగ్రామం ప్రగతి ధర్మారంలో గల వారి ఇంటి దగ్గరకు వెళ్ళి వారి తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి కోరుతూ వారి కుటుంబ సభ్యులకు పురందరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లింగారెడ్డి, నరసింహారెడ్డి, చందు దామోదర్, నాగార్జున తదితరులు సానుభూతిని తెలియజేశారు.

## పునః ప్రారంభమైన ఎన్నికల ప్రచారం

సైఫాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్, శివారు ప్రాంతాలలో ఎన్నికల వాతావరణ వేడిఎక్కుతున్నది. దసరా శరన్నరాత్రుల తరువాత బుధవారం నుంచి రాజకీయ నాయకులు, కార్యకర్తలు తమ, తమ ఫందాలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కొంత మంది నాయకులు ప్రచార కార్యక్రమాన్ని ఏలా ఉధృతంగా నిర్వహించాలి, ప్రత్యర్థులను ప్రచారం ద్వారా ఎలా ఎదుర్కొనాలి, ఏలా దెబ్బతీయాలనే ఆలోచనలలో మునిగిపోయారు. అయితే కొన్ని నియోజవర్గాలకు ఆ పార్టీల అధిష్టానవర్గాలు అభ్యర్థుల పేర్లను ప్రకటించకపోవడంతో ఆయా పార్టీల నాయకులు సందిగ్ధంలో పడ్డారు. తమకు టిక్కెట్ వస్తుందో లేక రాదో అన్న అనుమానాలతో కూడా ఉన్నారు. టిక్కెట్‌లను అధిష్టాన వర్గాలు ప్రకటించి బి-ఫారాలు ఇచ్చిన తరువాతే మరింత ఎక్కువగా ప్రచారం చేయాలన్న ఆలోచనల్లో పడ్డారు. ఒక వేళ టిక్కెట్ ఇవ్వకోపోతే మరొక రాజకీయపార్టీకి వెళ్ళి టిక్కట్ తెచ్చుకోవాలన్న ఆలోచనలలో కూడా ఉన్నారు. కొంతమంది అయితే స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటి చేసి పరువు దక్కించుకోవాలన్న ఆలోచనలలో ఉన్నట్టుగా తెలిసింది. అలు లేదు, చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా టిక్కెట్ రాక ముందు ప్రచారం మొదలు పెట్టి లక్షల కొద్ది రూపాయలు ఎందుకు వృదా చేసుకోవాలన్న ఆలోచనల్లో నాయకులు ఉన్నారు. అతి త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలు మిగిలిన అభ్యర్థుల పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. కొన్ని రాజకీయ పార్టీలలో జంపింగ్ జిలానీలు ఎక్కువైనారు.

### డిసెంబర్ 14నుంచి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న విజయ్‌కుమార్,తనికెళ్లభరణి, వల్లీశ్వర్

హైదరాబాద్, అక్టోబర్ 25,ప్రభాతవార్త: ప్రజలందరూ సుఖసంతోషంగా ఉండాలని, లోక కళ్యాణం కోసం భాగ్య నగర్‌లో తొలిసారిగా డిసెంబర్ 14నుంచి 17వరకు నగరం లోని జింఖాన్‌గ్రౌండ్స్‌లో శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి వీధి పళ్లెం మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆరాధ్య జనసేవా వాహిని ట్రస్ట్ చైర్మన్ తాడికొండ విజయ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ సినీనటులు తనికెళ్ల భరణి, విశ్రాంత ఐఏఎస్ ముదిగొండ శివప్రసాద్ తదితరులు లో కలిసి కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరిగే ఈకార్యక్రమాన్ని అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యావత్ ప్రజానీకం కరువు కాటకాలు, ఆనారోగ్యసమస్యలు, అకాల మరణాలు, ప్రకృతి వైపరిత్యాలు, ఉగ్రవాద విధ్వంస దాడులు, కలహాలు వంటివి రాకుండా అందరూ సంతోషంగా ఉండాలని ఈమహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ పాత్రకేయులు వల్లీశ్వర్, ప్రముఖ పౌరాణికులు బంగారయ్య శర్మ, ట్రస్ట్ సభ్యులు సుధాకర్ గుప్త, కైలాష్, శశిధర్, పాఠక్, కపూర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక

పటాన్‌చెరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు కైవసం చేసుకుటుందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఖాజిపల్లి ఎంపీటీసీ ఆకుల భార్గవ్, బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఓం ప్రకాష్, తదితరులు ఎమ్మెల్యే ఎంజీఆర్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలె కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మెనిఫెస్టోలు తయారు చేయడమే తప్ప అమలు చేసిన చరిత్ర లేని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామిని అమలు చేయలేదని విమర్శించారు. నేడు అదే పంథాలో కొనసాగుతూ ప్రజలను మోసం గించడానికి మరోసారి ఓట్లను అడుగేందుకు బయలుదేరారని దుయ్యబట్టారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పదేళ్ల కాలంలో 9వేల కోట్ల రుపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతో సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. రాబోయే 40 రోజుల్లో పాటు ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తూ విషయంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేవారు. త్వరలోనే బిఆర్ఎస్ పార్టీలోకి మరిన్ని వలసలు ఉంటాయన్నారు. చేరిన వారిలో కాజిపల్లి వార్డు సభ్యురాలు ఆకుల ముత్యాలమ్మ, ఊట్ల మాజీ వార్డు సభ్యులు బిక్షపతి, ప్రవీన్‌చారి, రాంప్రకాష్, గంగు సత్యనారాయణ, గంగు వెంకటేష్, అబ్దుల్ హాఫీజ్, లక్ష్మమ్మ, జగదాంబ, బాబు, కుమార్, రాము, శ్రీను, సాయి, మహేష్, గణేష్, జితేందర్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి, గుమ్మడిదల జడ్పీటీసీ కుమార్‌గౌడ్, గూడెం యాదమ్మ, మహిపాల్‌రెడ్డి కార్పోరెటర్లు పుష్ప,నగేష్ యాదవ్,మెట్టు కుమార్, సింధు,ఆదర్శ్ రెడ్డి, అమిన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్, అమిన్‌పూర్ మున్సిపల్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, అక్రమాలపై సిబిఐచే విచారణ జరిపించాలి

**సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా**



గన్‌పార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎస్‌పిఐ కార్యకర్తలు

సైఫాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై తక్షణమే కేంద్ర ప్రభుత్వం సిబిఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అనేక మంది సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలు బుధవారం గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రమోని పురుషోత్తం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్షల కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు జరిగిందని మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ పిల్లర్స్ 19, 20, 21 కుంగిపోవడంతో ప్రాజెక్టు యొక్క అవినీతి బట్టబయిలైందని ఆరోపించారు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాలను కేవలం అవినీతి ప్రయోజనం కోసమే చేపట్టి సిఎం కెసిఆర్ ప్రపంచంలోనే అత్యంత అవినీతి పరుడుగా మారారని విమర్శించారు. ఈ అవినీతి, అక్రమాలపై సిబిఐచే విచారణ జరిపితే నిజాలు వెలుగులోకి వస్తాయని కేంద్రం తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయలేదని ఆరోపించారు. కుంగిన ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్ళిన ఎస్‌పిఐ నిజనిర్ధారణ కమిటీ బృందాన్ని ప్రాజెక్టు వెలుపలే పోలీసులు అడుకోవడం దుర్మార్గమన్నారు. ప్రాజెక్టుల ముసుగులో అవినీతి,అక్రమాలకు పాల్పడిన కెసిఆర్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేష్, రావుల ఝాన్సీ, రామస్వామి, ఎస్కే ఆదాం, యార్లగడ్డ సాయిబాబా, ఎం.పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా

**ముషీరాబాద్ సీఐ జహంగీర్ యాదవ్**



రౌడీ షీటర్లను ఆర్‌డీఓ ముందు హాజరుపరుస్తున్న ముషీరాబాద్ సీఐ

ధర్నాచౌక్, అక్టోబర్ 25, ప్రభాతవార్త: ఎన్నికల దృష్ట్యా రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టామని ముషీరాబాద్ సీఐ జహంగీర్ యాదవ్ తెలిపారు. బుధవారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 20మంది రౌడీ షీటర్లను మంచి ప్రవర్తన కోసం ఆర్‌డీఓ ముందు హాజరు పరిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ప్రతి ఒక్క రౌడీపై దృష్టి పెట్టామని వివరించారు.

## ఉత్తర కుమారుడి ప్రగల్భాలు మానుకో

**ఓటమిని మరిచి ప్రగల్బాలా : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

కొడంగల్, అక్టోబర్ 25ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గం నుంచి 2018 ఎన్నికల్లో ఓటమి మరిచి ఉత్తరకుమారుడి ప్రగల్బాలు పలుకుతున్నాడని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడిని ఉద్దేశించి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఎద్దేవా చేశారు.మంగళవారం కొడంగల్‌లో కార్యకర్తల సమావేశంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు విసిరిన సవాల్‌ను ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి తిప్పికొట్టారు.బుధవారం కొడంగల్ పట్టణంలోని ఓ పంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.2018లో జరిగిన ఎన్నికల్లో తనతో పోటీ పడి ఒకవేళ తాను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్న రేవంత్‌రెడికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.ఎన్నికల్లో తన చేతిలో ఓటమి చవి చూసిన సంగతి మర్చిపోయి నేడు సీఎం కేసీఆర్‌కు సవాల్ విసరడం విడ్డూరంగా ఉందన్నారు.నీ స్థాయికి సీఎం కేసీఆర్ అవసరం లేదని ముందు తనపై గెలువాలని రేవంత్‌కు సవాల్ విసిరారు.మంత్రి కేటీఆర్ దత్తత తీసుకున్నందుకే నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు,మూడు కొత్త మండలాలు ఏర్పాటు జరిగిందని,నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.600 కోట్లు నిధులు కేటాయించారని గుర్తు చేశారు.అలాగే కొడంగల్‌లో డిగ్రీ కళాశాల,బొంరాస్‌పేట్,దౌలాబాద్ మండలాలకు జూనియర్ కళాశాలల మంజూరు,వివిధ రెసిడెన్షియల్ పాఠశాలల నూతన భవన నిర్మాణాలకు రూ.25కోట్ల నిధులు,బొంరాస్‌పేట్, కొడంగల్, దౌల్తాబాద్ మండల కేంద్రాల్లో రోడ్డు వెడల్పునకు రూ.5కోట్లు చొప్పున అలాగే కోస్గి,మద్దూర్ మండల కేంద్రాల్లో రోడ్డు వెడల్పుకు రూ.7 కోట్లు.గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగు పరుస్తు 40 ఏళ్ళుగా నిర్లక్ష్యానికి గురై నిర్మాణానికి నోచుకోని మద్దూర్ మండలం తిమ్మారెడ్డిపల్లి వాగుపై వంతెన నిర్మాణానికి రూ.6కోట్ల నిధుల మంజూరీ మంత్రి కేటీఆర్ దత్తత తీసుకోవడం వల్లే జరిగాయని చెప్పుకొచ్చారు.టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విమర్శలను అధారాలతో సహ పట్నం నరేందర్‌రెడ్డి తిప్పికొట్టారు.ఓటుకు నోటులో అడ్డంగా దొరికి కొడంగల్ పరువును దిగజార్చాడని విమర్శించారు.గతంలో ఓటుకు నోటు నేడు నోటుకు సీటు అంటూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులే బహాటంగా చెబుతున్నారని గుర్తు చేశారు.రెండేళ్ళు కరోనా విపత్తు సమయంలో రెండు పర్యాయాలు తనకు కరోనా సోకినా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కొడంగల్ ప్రజలకు సేవ చేశానని పట్నం పేర్కొన్నారు. కానీ అట్టి కరోనా విపత్తు సమయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అతడి సోదరుడు ఇరువురు కొడంగల్ ప్రజలను విస్మరించారని మండిపడ్డారు.బ్లాక్‌మేయిల్ రాజకీయాలతో పబ్బం గడుపుకుంటున్న రేవంత్‌రెడ్డి స్వంత పనులు చక్కబెట్టుకునేందుకే సమయం కేటాయించడని సంవత్సరానికి ఒక్కసారి కూడా కొడంగల్ ప్రజలకు అందుబాటులో లేదని ఆరోపించారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన

**పాల్గొన్న మంత్రి తలసాని, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: స్వయం పాలనలో ప్రజలందరు సుఖ:సంతోషాలతో ఉండాలని, అది తమ సంకల్పమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌లు అన్నారు. బుదవారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని హమాలీబస్తీలో బంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా బొడ్రాయి ప్రతిష్ట కార్యాక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయికి పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా జీవించాలనే ఉద్దేశంతో బొడ్రాయిని ప్రతిష్టించడం ఒక ఆచారంగా వస్తుందని తెలిపారు. హమాలీబస్తీలోని ప్రజలు కూడా సంతోషంగా ఉండాలనే ఆలోచనతోనే బస్తీవాసుల కోరిక మేరకు నూతనంగా బొడ్రాయిని ప్రతిష్టించినట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, కార్పొరేటర్‌లు హేమలత, సునీత, పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, ప్రముఖ సంఘ సేవకుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబా, బన్సీలాల్‌పేట్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, హమాలీబస్తీ అధ్యక్షుడు సుభాష్, యాదగిరి, అంజయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మీ మందిరంలో ప్రత్యేక పూజలు



భాగ్యలక్ష్మీ మందిరంలో జరిగి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిటిడిపి ప్రధాన కార్యదర్శి డాక్టర్.అవుల భరత్ ప్రకాష్

చార్మినార్, అక్టోబరు 25 ప్రభాతవార్త : తొమ్మిది రోజుల పాటు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం రాత్రితో ముగిసాయి.వేలాది మంది భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.పాతబస్తీ బేలా ప్రాంతానికి చెందిన టిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్.అవుల భరత్ ప్రకాష్ దంపతులు శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు.నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## యాదాద్రి నరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం



కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు బుధవారం యాద గిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. కూకట్‌పల్లి నియోజవకర్గంలో నేటి నుండి రెండో విడత ప్రచార కార్యక్రమంలో భాగంగా మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో పాటు కూకట్‌పల్లికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు.

### గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కలిసిన కూన

జీడిమెట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ బుధవారం గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ని సస్పెన్షన్ ఎత్తివేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సమకాలీన రాజకీయ అంశాలతో పాటు, అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఇరువురు దాదాపు అరగంట పాటు చర్చించారు. ఈ భేటీలో పలువురు బిజెపి నాయకులు, హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### డబ్బుకు అమ్ముడు పోయామనడం బాధాకరం

**మల్కాజిగిరి బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు**



మీడియా సమావేశంలో కార్పొరేటర్లు

అల్వాల్, అక్టోబరు 25 ప్రభాతవార్త: డబ్బుకు అమ్ముడు పోయామని ఎమ్మెల్యే ఆరోపించడం బాధాకరమని మల్కా జిగిరి కార్పొరేటర్‌లు పేర్కొన్నారు. బుధవారం అల్వాల్‌లో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనీల్ కిషోర్, మీనా ఉపేందర్ రెడ్డి, సునిత రాము యాదవ్‌లు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తన స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని వారు విమర్శించారు. కొడుకు టిక్కెట్ కోసం తల్లి లాంటి టిఆర్‌ఎస్ పార్టీకి ద్రోహం చేశారని పేర్కొన్నారు. కార్పొరేటర్లుగా టిఆర్‌ఎస్ గుర్తుపై గెలిచామనేది విమర్శలు చేసిన వారు గుర్తుంచుకోవాలని సూచించారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బిఆర్‌ఎస్‌లో కొనసాగడానికి నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు చింతల శ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులను అభినందించిన కాటూరి



ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : విజయ దశమి సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్‌లోని పారి శుద్ధ్య కార్మికులను జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కాటూరి రమేష్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌ను పరిశుభ్రం గా ఉంచడం లో వారు చేస్తున్న సేవా ఎనలేనిదని కొని యాడారు. ఈ సందర్భంగా పండుగ కానుకగా మహిళలకు కానుకలు అందజేశారు. అనంతరం కాటూరి రమేష్ సూపర్వైజర్ మహేందర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ నాయుడు, అశోక్‌కుమార్, భవాని రమేష్, డి.రాజు, బి.నాగరాజు, జి.ఆంజనేయులు, మంగమ్మ, కురుమయ్య పాల్గొన్నారు.

## 'కళాదర్బార్ ప్రతిభా పురస్కారాలు' ప్రదానం

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త: ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాదర్బార్ ఆధ్వర్యంలో 'కళాదర్బార్ ప్రతిభా పురస్కారాలు' ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత పొత్తూరి రంగారావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ ఎస్.వేణుగోపాలచారి హాజరై పురస్కారాలను అందించి గౌరవించారు. సుప్రసిద్ధ సుచిరిండియ సీఈవో డాక్టర్ వై.కిరణ్, ఐపీఎస్ అధికారి గిరిధర్, వాసవీ గ్రూప్ అధినేత కొమ్మాలపాటి శ్రీధర్, కంటమనేని శివ, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు. సంగీత సేవారత్న పురస్కా రాలను డి.మోహనకృష్ణ, కె.రామాచారి, ఆర్.విశ్వనాథ్, సురేఖామూర్తి, శశికళాస్వామి, పద్మశ్రీలకు అందించగా సంగీత గానరత్న పురస్కారాలను ఆమని, కె.ప్రవీణ్ కుమార్, శీలం రమణ, సిహెచ్.సురేశ్, శారదాసాయి, మాధవిలకు అందుకోగా, స్వరరత్న పురస్కారాలను శ్రీదేవి, మహ్మద్ ఖాజా, శైలజ, మురళీకృష్ణ, జ్యోతిర్మయి, ఇందునైనలకు అందించి గౌరవించారు. వ్యాఖ్యాతగా పిఎంకె.గాంధీ వ్యవహరించారు.

## బిజెపి పార్టీకి కుత్బుల్లాపూర్‌లో ఆదరణలేదు

**ఎమ్మెల్యే కెపి వివేకానంద**



పార్టీలోకి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త : బిజెపి వంటి మతతత్వ పార్టీలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భవిష్యత్తులేదని ఎమ్మెల్యే కెపి వివేకానంద పేర్కొన్నారు. బుధవారం సూరారం డివిజన్‌కు చెందిన బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎంఎస్ వాసు, బిజెపి 130 డివిజన్ ప్రెసిడెంట్ గుబ్బల లక్ష్మీనారాయణ, బిజెపి 130 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఆడబళ్ళ వెంకటరత్నం, బిజెపి ముస్లిం మైనార్టీ డివిజన్ ప్రెసిడెంట్ ఎం.డి అజీజ్, అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ ఎస్‌కె ఆనోక్, బీజెపి క్రిస్టియన్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ దారేళ్ళ రవి, బీజెపి 130 డివిజన్ బూత్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఆదర్శ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహాచారిలను ఎమ్మెల్యే కెపి వివేకానంద బిఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. అభివృద్ధిలో పాలుపంచుకునే ప్రతి ఒక్కరికి బిఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానం ఉంటుందన్నారు.

## నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంలో పద్మారావుగౌడ్ విఫలం

**ఆదం సంతోష్‌కుమార్**



ప్రజలకు కరపత్రాలను అందజేస్తున్న అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్, సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య

మెట్టుగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త: నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ విఫలమ య్యారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్ ఆరోపిం చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెట్టుగూడ డివిజన్ పరి ధిలోని ఆయా ప్రాంతాల్లో అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారం నిర్వహించారు. ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రచారాన్నికొనసాగించారు. వీరికి మద్దతుగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవయ్య ప్రచారం చేసి ఆదం సంతోష్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాఘవయ్య మాట్లాడుతూ 35 సంత్సరాలుగా ప్రజాసేవలో ఉంటు అందరికి అందరికి అందుబాటులో ఉండే ఆదం సంతోష్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదం ఉమాదేవి, ఆదం శ్రుజన్‌కుమార్, షికల్ ఖాన్, వహిద్ ఉద్దీన్, అనిల్, జయరాజ్, వెన్ను నర్సింగ్ రావు, దౌలత్ ఖాన్ పాల్గొన్నారు.

## హెబ్రోన్ సంస్థ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త: క్రైస్తవులకు పవిత్రమైన హెబ్రోన్ సంస్థ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ది సొసైటీ ఆఫ్ ట్రస్టీస్ ఆఫ్ ఇండిజినెస్ చర్చెస్ ఇన్ ఇండియా చైర్మన్ బ్రదర్ జోసెఫ్ కురియన్, సొసైటీ అధికార ప్రతినిధి, ప్రధాన కార్యదర్శి ఆర్.వీరాచారి హెచ్చరించారు. బుధవారం గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లోని హెబ్రోన్ చర్చ్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోని వేలాది క్రైస్తవ సంఘాలను నిర్వహిస్తున్న హెబ్రోన్ చర్చ్‌ను బ్రదర్ భక్తసింగ్ గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లో ది సొసైటీ ఆఫ్ ట్రస్టీస్ ఆఫ్ ఇండిజినెస్ చర్చెస్ ఇన్ ఇండియా పేరుతో ఒక మంచి ఆశయంతో 1971వ సంవత్సరంలో ఏర్పాటు చేస్తే కొందరు ఈ సంస్థను, చిరునామాను కూడా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమంగా వాడుకుం టున్నారని, 'ది ఇండిజిస్ చర్చిస్ ఇన్ ఇండియాట్రస్ట్ అనేది ఈ చిరునామాలో పనిచేయడం లేదని స్పష్టం చేశారు. కెఎం.సాంసన్, బానోతు భీమా అలియాస్ బర్నబాస్, ట్రస్ట్ సభ్యులు కొందరు తమ ఆధార్ కార్డులతో సొసైటీ చిరునామాను అక్రమంగా వాడుకుంటూ, అక్రమంగా గ్యాస్ కనెక్షన్‌లు తీసుకుని చర్చిలో తాము నివాసముంటున్నట్లు తప్పుడు సమాచారమిస్తూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఇందులో సాంసన్ గోల్కొండ చౌరస్తా, ముషీరాబాద్‌లో ఉంటుండగా, బర్నబాస్ మాత్రం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, విద్యానగర్‌లోని బృందావన్ కాలనీలోని సీయోను ప్రార్థనా మందిరంలో ఉంటున్నారన్నారు. ఇదే అంశంపై ముషీరాబాద్ పోస్టు ఆఫీసు, గ్యాస్ ఎజెన్సీ, పోలీసులు, తహశీల్దార్ అధికారులకు వివరించడం జరిగిందని, ఈ విషయంలో హెబ్రోన్ చర్చ్ సభ్యులు మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ఈజిప్ట్ ఆవిర్భావంలో తెలుగుజాతి వైభవం ఇమిడివుంది



ఈజిప్ట్ వైభవం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాజగోపాల్ తదితరులు

రవీంద్రభారతి, అక్టోబరు 25 ప్రభాతవార్త : 4500 సంవత్సరాల తెలుగుజాతి వైభవం ఈజిప్ట్ ఆవిర్భావం లో ఇమిడి ఉందని ప్రముఖ రచయిత డా. ఎస్.వేణు గోపాల్ ఎంతగానో లోతు ల్లోకి పరిశోధించి ఈజిప్ట్ ఆవిర్భావం గ్రంథం ద్వారా వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని ప్రముఖకవి, రాష్ట్ర భూగర్భ గనులశాఖ పూర్వ సంచాలకుడు డా. వి.డి.రాజగోపాల్ ప్రశంసించారు. వేల సంవత్సరాల ఘనచరిత్ర ఉన్న ఈజిప్టులో తెలుగురాష్ట్రాల మూలాలు కూడా ఉన్నాయని తన పరిశోధన ద్వారా కనుగొని పుస్తకరూపం తీసుకురావడం తరతరాల యువత, విద్యార్థుల కు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడుతూ వేణుగోపాల్‌ను అభినందిం చారు. అధ్యక్షోపన్యాసంలో మహ్మద్‌రఫీ వేణుగోపాల్ పరిశోధనాత్మక పుస్తకం లో పట్టిన నాలుగున్నరేళ్ల శ్రమ, 4500 సంవత్సరాల తెలుగుజాతి వైభవం కొట్టొచ్చినట్లు కనబడుతుం దని శ్లాఘించారు. ఈజిప్టులో తెలుగుజాతి మూలాలు, తెలుగుభాష ఉందని రచయిత చాటిచెప్పారని వద్దేపల్లి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సుధా ప్రచురణాలయం, కళపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సీనియర్ పాత్రికేయుడు డా. మహ్మద్‌రఫీ సభాధ్యక్షతన ప్రముఖ రచయిత డా. ఎస్.వేణుగోపాల్ పరిశోధనాత్మక రచన ఈజిప్ట్ ఆవిర్భాం (4500 సంవత్సరాల తెలుగుజాతి సంస్కృతీ వైభవం) గ్రంథావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వి.డి.రాజగోపాల్ గౌరవ అతిథులు డా. వద్దేపల్లికృష్ణ, కె.జయప్రసాద్, ఎన్.కోటేశ్వరరావు, లంక లక్ష్మీనారా యణ, జి.వెంకటరెడ్డి, చేబ్రోలు శశిబాల, రచయిత డా. ఎస్.వేణుగోపాల్ తదితరులతో కలిసి ఈజిప్ట్ ఆవిర్భావం గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు వర్ధమాన కవులచే తెలుగుజాతి వైభవం కవితాపఠనం ఆహుతుల అలరించి ఆలోచింపజేసింది.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా ప్రత్యేక పోలీస్ బలగాలతో పోలీస్ ఫుట్‌మార్చ్, వాహనాల తనిఖీలు నిర్వహించిన సిఐ వెంకటేశ్వరరావు

## పార్టీలకు అతీతంగా అలయ్ బలయ్ అభినందనీయం

**కార్పొరేటర్ కొంతం దీపిక**



అలైయ్ బలైయ్ వేడుకల్లో పాల్గొన్న మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: విజయద శమిని పురస్కరించుకొని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో బుధవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ వేడుకలకు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు ఆమె దసరా శుభాకాంక్షలు తెలిపారు. హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ రాజకీయపార్టీలకు అతీతంగా ప్రతి ఏటా దసరా వేడుకల తరువాత ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : జంపనప్రతాప్



బోయిన్‌పల్లిలో దేవీ శరన్నవరాత్రి ముగింపు వేడుకల్లో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

అడ్డగుట్ట, అక్టోబర్ 25 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవిం చాలి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ దసరా శరన్నవరాత్రి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన వేడుకలు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశం,రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అజిత్ కళ్యాణ్, దుర్గయ్య, శ్రీకాంత్, నర్సింగ్ అజిత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బండారు దత్తాత్రేయను సన్మానించిన భజరంగ్‌సేనా



అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: ఆలయ్, బలయ్ కార్యక్రమంలో భాగంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను తెలంగాణ భజరంగ్‌సేనా అద్వర్యంలోఘనంగా సన్మానించారు. బండారు దత్తాత్రేయ,బండారు విజయను తెలంగాణ భజరం గ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్ లక్ష్మన్‌రావు గుప్తలు శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో బం డారు హరి,కె.రాఘవకుమార్, నరేష్,సాయి, సంగీత,సురేష్,కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



తార్నాక, అక్టోబర్ 25 ప్రభాతవార్త: మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి కలిశారు. వివిధ సమస్యల గురించి చర్చించిన తరువాత ఆయనకు పుష్పగు చ్ఛాన్ని అందజేసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్‌తో పాటు బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి కూడా ఉన్నారు.

## కెఎం ప్రతాప్‌కు సన్మానం



పేట్ బషీరాబాద్ అక్టోబర్ 25, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్‌ను బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ 25, గాజుల రామారం సర్కిల్ 26 (ఎస్‌ఎఫ్‌ఏ) శాని టేషన్ సూపర్వైజర్లు, వివిధ కాలనీ, బస్తీ వాసులు మర్యాపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం ప్రతాన్‌ను శాలువా తో సత్కరించి, మొక్కను బహూకరించారు.

### శంకర్‌మఠంలో నేత్రపర్వంగా అమ్మవారి రథోత్సవసేవ

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త: శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానము ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నల్లకుంటలోని శంకర్‌మఠ్‌లో అమ్మవారి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మవారికి కామధేను అలంకారోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.

## నేత్రపర్వంగా అమ్మవారి నిమజ్జన ఉరేగింపు



అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

చిక్కడపల్లి అక్టోబరు 25 ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా, వేదపండి తుల మంత్రోచ్ఛారణల మధ్య బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలో నేతాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపం వద్ద అమ్మవారు నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం జరిగింది. తొమ్మిది రోజుల పాటు ఆత్మబంధు, కల్యాణందపీఠం పీఠాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయి నాథశర్మ పర్యవేక్షణలో పూజలందుకున్న అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముందు దుర్గారూప స్థాపితకలశోద్వాసన అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. నిర్వాహకులు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కందూరి కృష్ణ, రాపర్తి రాజగోపాల్, చంద్రమోహన్‌గౌడ్, పెండ్యాల చందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపాన్ని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### టిఎన్‌జిఓ అధ్యక్షులుఎస్.ఎం.ముజీబ్‌హుస్సేకు సన్మానం



గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 25ప్రభాతవార్త: విజయ దశమి ని పురస్కరిం చుకుని తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి ఖాలేద్ అహ్మద్, సలహాదారులు వెంకట్‌రెడ్డి, విద్యాశాఖ టిఎన్‌జిఓ ప్రతినిధులు దేవిడ్, ఫిరోజ్ అహ్మద్, ముజాహిద్, కార్యవర్గసభ్యులు సుదర్శన్, జాకీర్, కృష్ణ, అనిల్, అజీజ్, జమీల్, పరమేష్, ఉస్మాన్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మతకు కళలు దోహదం

**సినీనటి గీతా భాస్కర్**

హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త: చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కళలు ఎంతగానో దోహదం చేస్తాయని ప్రముఖ విజువల్ ఆర్ట్ ఉపాధ్యాయురాలు సినీనటి గీతాభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిన్నారులకు డ్రాయింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. పాఠశాలల్లో డ్రాయింగ్ తరగతులు మొక్కుబడిగా సాగటం విచారకరమన్నారు. విద్యార్థుల్లో ఆర్ట్‌ను ప్రోత్సహించేందుకు ఇండియా ఫైన్ ఆర్ట్ అండ్ మీడియా ఎడ్యూకేషన్ సొసైటీ ద్వారా ప్రత్యేక కోర్సును రూపొందించినట్లు తెలిపారు. ఆరునెలలపాటు సాగే ఈకోర్సుతో పిల్లలు తమ భావాలను గుర్తించి ఆయారంగాల్లో ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలుగుతారన్నారు. ప్రతిపాఠశాలలో విద్యార్థులు డ్రాయింగ్ తరగతిని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు అద్భుతాలు సాధించవచ్చునని పేర్కొన్నారు.

## బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలోకి వలసలు

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కెసిఆర్ ఏక్ నంబర్ దొంగ, ఎమ్మెల్యే వివేకనంద దస్ నెంబర్ దొంగ అంటూ మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అధికార పార్టీ నాయకులపై మండిపడ్డారు. జీడిమెట్ల 132 డివిజన్ పరిధి, జీడిమెట్ల గ్రామంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి కళ్యాణ్ అతని మిత్ర బృందం సుమారు 200మందితో మంగళవారం రాత్రి బిజెపిలో చేరగా, వారికి కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్ర మోడీ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై, కుత్బుల్లాపూర్ కూన శ్రీశైలంగౌడ్‌తోనే సాధ్యమని భావించి బిజెపిలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కెపి వివేకానంద మళ్ళీ ప్రజలను మభ్యపెట్ట ఓట్లు దండుకోవడానికి వస్తున్నాడని, తని మాయ మాటలు నమ్మవద్దని అన్నారు. తొమ్మిదేళ్ల వివేకానంద పాలనలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. దొంగ హామీలతో కాలం గడుపుతున్న సిఎం కెసిఆర్‌కు, ఎమ్మెల్యే వివేకానందకు ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. కుత్బుల్లాపూర్‌లో బిఆర్‌ఎస్ పార్టీకి ఆదరణ లేదని, ఈ సారి బిజెపి గెలుపు ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, సాయి, శ్రీనాథ్, శివ, అక్షయ్, టిల్లు, నాగరాజు, మహేష్, వినయ్‌కుమార్, మహేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బలరాం, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జయశంకర్, శివాజీరాజ, రామిడి వెంకట్‌రెడ్డి, నాయకులు రాజు, అరవింద్, నరేష్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై దాడులు.. అక్రమ మద్యం స్వాధీనం

ఉప్పల్, అక్టోబరు 25 ప్రభాతవార్త : ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బెల్టుషాపులపై దాడులు నిర్వహించి అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి డిపిఇఒ డి.అరుణ్‌కుమార్, సూపరిటెండెంట్ బి.ముకుందరెడ్డి ఆదేశాల మేరకు నాగోల్ కొత్తపేట సౌభాగ్యపురం కాలనీలో అనధికారికంగా మద్యం విక్రయిస్తుండగా దాడులు నిర్వహించినట్లు తెలిపారు. కాలనీలో నివసించే ఒ.దానమ్మ అనే మహిళను పట్టుకుని ఇంట్లో ఉన్న 117 లీటర్ల మద్యం, 109 బీర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.ఒక లక్ష 57వేలు ఉంటుందని తెలిపారు. స్థానికంగా ఉంటున్న మద్యం దుకాణాల నుంచి కొనుగోలు చేసి బెల్టుషాపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు అబ్దుల్ జబ్బార్, శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొడంగల్‌లో కర్నాటక రైతుల ర్యాలీ

కొడంగల్,అక్టోబర్ 25ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గ సరిహద్దులో గల కర్నాటక రాష్ట్రంలోని ముదేల్,నాడేపల్లి,రెబ్బన్‌పల్లి,మెత్కు,పాకాల,తొలుమామిడి,కం డ్రపల్లి తదితర గ్రామాలకు చెందిన పలువురు రైతులు,మహిళలు బుధవారం కొడంగల్‌లో ర్యాలీ చేపట్టారు.పట్టణంలోని శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి వినాయక్ చౌరస్తా మీదుగా ప్రధాన రహదారిపై ప్లేకార్డులతో ర్యాలీ నిర్వహించారు.కర్నాటకలో అధికార కాంగ్రెస్ పార్టీ అక్కడి ప్రజలకు 6 గ్యారెంటీలు ప్రకటించి అధికారంలోకి వచాచక అమలు చేయడం లేదని రైతులు ఆరోపించారు.ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ కర్నాటక ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు కర్నాటక రాష్ట్రంలో అమలుకు నోచుకోవడం లేదన్నారు.గృహజ్యోతి పేరుతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చారని,200 యూనిట్లు దాటిన వారికి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని విమర్శించారు.ఏడు గంటల కరెంటు ఇస్తామని చెప్పి మూడు గంటలు కూడా సరఫరా చేయడం లేదని చెప్పారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ వాగ్దానం చేసి ప్రస్తుతం బస్సులను తగ్గించారని ఆరోపించారు.గృహలక్ష్మీ పేరుతో మహిళలకు నెలకు రూ.2వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక కేవలం ఒక నెల మాత్రమే డబ్బులు ఖాతాల్లో జమచేశారని అన్నారు.యువనిధి పేరుతో యువకులను అదుకుంటామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పటివరకు అ పథకాన్ని అమలు చేయడం లేదన్నారునెలకు 10కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదని,కేంద్రం నుంచి వచ్చే 5 కేజీల బియ్యం మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు.

**ర్యాలీని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు**

కర్నాటక రాష్టానికి చెందిన రైతుల ర్యాలీ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రధాన రహదారిపైకి వచ్చి వారిని అడ్డుకున్నారు.కర్నాటక వాసుల చేతుల్లో ఉన్న ప్లేకార్డులను చించివేవారు. ఇరు వర్గాల మద్య తోపులాట జరుగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు.భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావడంతో పరిస్దితి ఉద్రిక్తంగా మారడంతో జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆందోళనకు దిగారు.కర్నాటక వాసుల ఊరేగింపుకు అనుమతి లేకున్నా పోలీసులు సహకరించారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ విషయపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్‌కు ఫిర్యాదు చేశారు.తాము ఎవ్వరికి అనుమతి ఇవ్వలేదని ఆయన చెప్పినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని కాం గ్రెస్ నాయకులు ఆరోపించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.తహశీల్దార్ కార్యాలయం ఎదుట గల ప్రదాన రహదారిపై భైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.అధికారులు,పోలీసులు నా య్యయంగా పారదర్శకంగా జవాబుదారిగా ఉండాలని కోరారు.సీఐ రాములు మాట్లాడుతు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు.నిబంధనలు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు.కర్నాటక నుంచి వచ్చిన వారి వివరాలను తెలుసుకొని కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.దీంతో కాంగ్రెస్ నాయకులు ఆందోళన విరమించారు.ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు ఎండీ.యుసూఫ్, నందారం ప్రశాంత్,కొడంగల్ నయ్యూం,దాము,సోమశేఖర్,శంకర్‌నాయక్‌లతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలాన్ని అందాలంటే రాష్ట్రంలో బిజెపి జెండా రెపరెపలాడాలి

**ఖైరతాబాద్ బిజెపి అభ్యర్థి చింతల**



బిజెపిలో చేరిన కొత్త వెంకటేశ్వర రావుకు కండువా కప్పి స్వాగతం పలుకు తున్న చింతల రామచంద్రారెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం పథకాలన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందాలంటే ఈ ఎన్నికల్లో బిజెపి జెండా రెపరెపలాడాలని ఖైరతాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. కేంద్రంలో లాగానే రాష్ట్రంలో కూడా బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుం దన్నారు. వాసవి క్లబ్ జూబ్లీహిల్స్ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు బిజెపిలో చేరిన సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ కమలాపూరి కాలనీలో జరిగిన కార్యక్రమంలో చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ప్రజల ఆలోచన విధానానికి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉన్నాయన్నారు. వాసవి క్లబ్ జూబ్లీహిల్స్ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నాయకుడు మోదీ విధానాలకు ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు తెలి పారు. డివిజన్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో కమలాపూరి కాలనీ ఆర్యవైశ్య ప్రముఖులు సినీ నిర్మాత సత్యనారా యణ, జిల్లా అధికార ప్రతినిధి శ్రావణ్ కుమార్ యాదవ్, రమేష్ గుప్తా, వెంకటేష్, కె.రమేష్, బాలకృష్ణ, గోపాల గుప్తా, ఎం.కృష్ణ, శ్రీనివాస్, సీతారాం, సురేష్‌బాబు, భరత్, వెంకట్‌స్వామి, డి.శ్రీను, అరుణ్‌కుమార్, శంకర్, ఉదయ్‌కుమార్, గణేష్, యాదవ్, తిరుపతి, యాదవ్, శేఖర్, రామాజనేయులు, మల్లేష్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు లలిత, రమాదేవి, వీరవేణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తా... గెలిపించండి : మైనంపల్లి



డిఫెన్స్ కాలనీ సొసైటీ సభ్యులతో మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంత్‌రావు..

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని డిఫెన్స్ కాలనీ సొసైటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని, తనపై నమ్మకం ఉంచి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పార్థ సారధి, శివయ్య, బి.ఎస్.ఎన్.రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, డిఫెన్స్ కాలనీ సొసైటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, గుండ నిరంజన్, సతీష్, ఎస్సార్ ప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, కుంటిసీను,మహాపాత్ర, చెన్నారెడ్డి, మహేష్‌గుప్తా, మహేష్‌యాదవ్, యాది, అవినాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్‌గౌడ్, వీరేందర్‌గౌడ్‌లతో అందెల భేటీ

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేసిన అందెల శ్రీరాములుయాదవ్ మాజీ మంత్రి తూళ్ళ దేవేందర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. నియోజకవర్గంలోని తుక్కుగూడ దేవేంద్రభవనం లో ఆయనతో పాటు రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్‌ను కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ గెలుపు, ప్రచారం విషయమై వారు అందెలకు దిశానిర్దేశనం చేశారు.

## అభివృద్ధి చేసి చూపిస్తా : ఎమ్మెల్యే మంచిరెడ్డి



కాలనీవాసుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ని వివిధ కాలనీలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మార్నింగ్ వాక్ చేశారు. సూర్యసాయినగర్, జనచైతన్య కాలనీ, గంగిరెడ్డి కాలనీ, శ్రీరామ్ నగర్‌కాలనీ వాసులతో ముచ్చటించి, అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీ సమస్యలే కాకుండా ఎలాంటి ఇబ్బందులు తమ దృష్టికి తీసుకు రావాలని వాటినే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలవాసులు కిషన్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల అమరేందర్‌రెడ్డి, నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, కార్తిక్, మోహన్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో విస్తృతంగా బీఆర్ఎస్ ప్రచారం



బీఆర్ఎస్ కరపత్రాలను అందజేస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** నాచారం కార్పోరేటర్ శాంతి సాయిజన్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు అభ్యర్థి బిఎల్ఆర్‌ను గెలిపించాలని కోరుతూ గడపగడపకు బండారి నినాదంతో ప్రచారాన్ని కొనసాగించారు. సర్వస్వతినగర్,హెచ్ఎంటీ, బాపూజీనగర్ తధితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలగురించి రూపొందించిన బ్రోచర్లను ఇంటింటికి పంపిణీ చేశారు. అదేవిధంగా పార్టీ మేని ఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బిఎల్ ఆర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తకర్తలు పాల్గొన్నారు.

## పండుగలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలు



పూజలు నిర్వహిస్తున్న డిఇ హన్మంతరెడ్డి, ఎఇ సత్యనారాయణ తదితరులు



బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న తీగల సునరితారెడ్డి తదితరులు



రావణదహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యాదగిరి, రాజేశ్వర్‌రావు తదితరులు

**మలక్‌పేట, అక్టోబరు 25 ప్రభాతవార్త:** పండుగుల సాంప్రదాయాలకు ప్రతిరూపాలని డిఇ హన్మంతరెడ్డి పేర్కొన్నారు. అస్మాన్‌ఘడ్ పరిధిలోని వివిధ విద్యుత్ కార్యాలయాల్లో జరిగిన విజయదశమి వేడుకల్లో పూజలు నిర్వహించారు.కార్యక్రమాల్లో ఎఇ సత్యనారాయణ, రామకృష్ణానంద్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. **రాజరాజేశ్వరి ఆలయంలో...** మూసారాంబాగ్ శ్రీ దుర్గా రాజరాజేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకంటి యాదగిరి, కాటపల్లి రాజేశ్వరరావు,ఆకుల విష్ణువర్ధన్‌యాదవ్, కాసుల జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో జమ్మి పూజ, రావణ దహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. **ఈస్ట్ ప్రశాంత్‌నగర్‌లో...** ఈస్ట్ ప్రశాంత్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తూరు గోపాల్, బట్టుదాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. **పల్టాన్‌లో...** మలక్‌పేట పల్టాన్‌లో నిర్వహించిన రావణ దహన కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంజరి వినోద్‌కుమార్, జి.బాలకృష్ణ యాదవ్, టిపిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. **హరిహరక్షేత్రంలో...** మలక్‌పేట పల్టాన్‌లోని హరిహర క్షేత్రంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు, చంద్రశేఖర్‌శర్మల, ఆలయ ఛైర్మన్ సూగూరు రమేష్, ఇఓ మార్తండరావు, సభ్యులు శ్రీహరి, రేణుఅగర్వాల్, పారిజాతారెడ్డి, సత్యేందర్, విజయ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు



ఉప్పల్‌లో కవాతు నిర్వహిస్తున్న డిసిపి డి.జానకీ, అడిషనల్ డిసిపి వెంకటరమణ, సిఐ శ్రవణ్‌కుమార్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కేంద్రబలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఉప్పల్‌సర్కిల్ చిలుకానగర్, న్యూరాంనగర్, మల్లికార్జున్‌నగర్, కెకెఆర్‌గార్డెన్, ఉప్పల్ కమాన్ తదితర ప్రాంతాల్లో డిసిపి జానకి దరవత్, అడిషనల్ డిసిపి వెంకటరమణ, సిఐ శ్రవణ్‌కుమార్, మేడిపల్లి సిఐ సైదులు, డిఐ మన్మదకుమార్, ప్రభాకర్, ఎస్ఐ రమేష్, నెహ్రూ, బుగ్గయ్య, ఇస్తేర్‌రాణి తదితరులు కవాతులో పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసిపి జానకి మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించేకునేందుకు ఓటర్లకు భరోసా కల్పించే చర్యలలో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. 130 మంది కేంద్ర బలగాలతోపాటు, ఉప్పల్ పోలీసులు అయుధాలు ధరించి కవాతులో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అసాంఘిక శక్తులకు హెచ్చరికగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అలాయ్-బలాయ్‌లో పాల్గొన్న అందెల



దత్తాత్రేయ ఆశీర్వాదం తీసుకుంటున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన దసరా అలాయ్-బలాయ్ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు హాజరైన ఈ కార్యక్రమంలో అందెల పాల్గొని దత్తన్న ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి అలాయ్-బలాయ్ సంస్కృతిని కాపాడుతున్న దత్తన్నను ఆదర్శంగా చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## సాయిబాబ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ఈస్ట్‌ఆనంద్‌బాగ్ ఆర్‌యూబి ఉన్న సాయిబాబా ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పూజరి సత్య పండిత్ పాల్గొన్నారు.

## మర్వాడీల సంక్షేమానికి కృషి : ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ నేత గుడి మధుసూధన్‌రెడ్డి, బాణాల విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గర్బ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమానికి ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిధిగా హజరై పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నాచారం, మల్లాపూర్, చిలుకానగర్, కల్యాణ పురి తదితర ప్రాంతాల్లోని మర్వాడీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తా నన్నారు. మార్వాడీలకు అన్ని వేళలా చేయూత అందిస్తానన్నారు. మార్వాడీ లకు ప్రత్యేకంగా కమ్యూనిటి హాల్ స్థలం కేటాయించేందుకు తగుచర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్వాడీలు బిఎల్ఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్‌నేతలు సాయిజెన్ శేఖర్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, జెల్లి మోహన్, పలువురు మార్వాడీ మహిళలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్ర ఎన్‌క్లేవ్‌లో ఆత్మీయ సమ్మేళనం

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకొని ఈస్ట్ ఆనంద్‌బాగ్ రామచంద్ర ఎన్‌క్లేవ్‌లో మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. మల్కాజిగిరి నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు ఆయను మర్యాదపూర్వంగా కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో బీజెపి విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది వెంకటేష్, ఎంఎ ఖుద్దూస్, నరేందర్ రెడ్డి, వెంకట్‌గౌడ్, కార్తిగౌడ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 200కిలోల పూలతో మహా పూర్ణాహుతి



అమ్మవారికి పూలు దృశ్యం

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** చైతన్యపురి డివిజన్ పనిగిరికాలనీలోని శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో బ్రహ్మశ్రీ సుధీర్‌శర్మ నేతృత్వం లో బుధవారం బాలహోమం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాపూర్ణాహుతి సుమారు 200కిలోల వివిధ రకాల పూలతో అభిషేకం నిర్వహించి అమ్మవారిని అలంకరించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనం చేసి అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి ప్రచారం

**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ చిలుకానగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకానగర్, న్యూరాంనగర్, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి పచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 5 గ్యారంటిలపై ఇంటింటికి ప్రచారం చేయాలని సూచించారు.. పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, కొంపల్లి బాలరాజు, ఆకిటి ఆగంరెడ్డి, మంచాల రఘు, పలువురు పార్టీ నేతలు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిల నుంచి బీఆర్ఎస్ పార్టీ లోకి భారీగా వలసలు : మంత్రి సబిత



బిఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి పెద్ద ఎత్తున టిఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్, బిజెపి నాయకులు పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షులు నాగేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరగా మంత్రి సబిత వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే రాష్టానికి శ్రీరామరక్ష అన్నారు. అన్ని రంగాల్లో నేడు తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పార్టీలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిలో సబితమ్మ పాత్ర ఎంతో గొప్పదన్నారు. కోట్లాది రూపాయల నిధులు తెచ్చి అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు.

## హరిపురికాలనీలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పటేల్ సునీతరెడ్డి తదితరులు

**హైదరాబాద్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ హరిపురికాలనీ రోడ్ నెంబర్ 1లో మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల అందమైన బతుకమ్మలను పేర్చి పాటలు పాడారు. బతుకమ్మ పోటీల లో మొదటి బహుమతి వాసవి, రెండవ బహుమతి శైలజ, మూడవ బహుమతి సుమాంజలి, ప్రోత్సాహక బహుమతులు అరుణ, మధుమతి, నవనీత, సునీత, ఉమా, రమ్య, వెంకటరమణ, బాల భవాని, శ్రావణి లకు సునీతా రెడ్డి అందజేశారు.

## మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి ప్రభుత్వ అవినీతే కారణం: ఎస్‌పిఐ



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బొడ్రమోని, ఎస్‌పిఐ బృందం

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** కెసిఆర్ మానస పుత్రికగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించుకున్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించి మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడానికి ప్రభుత్వ అవినీతే కారణమని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం ఆరోపించారు. పిల్లర్లు కుంగిన మేడిగడ్డ బ్యారేజీని బుధవారం ఎస్‌పిఐ రాష్ట్ర కమిటీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ ప్రాజెక్ట్ రీడిజైనింగ్ పేరుతో వేల కోట్ల రూపాయాల అవినీతికి కెసిఆర్ ప్రభుత్వం పాల్పడిందని విమర్శించారు. బ్యారేజీ పిల్లర్లు కుంగడందా ్వరా ప్రభుత్వ అవినీతి బట్టబయలు అయ్యిందని ఆయన దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ప్రజాధనాన్ని దుర్వినియోగానికి బాధ్యులైన అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే బ్యారేజీ సందర్శనకు వెళ్ళిన తమబృందాన్ని పోలీసు బలగాలు అడ్డుకోవడాన్ని ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేష్, రావుల ఝాన్సీ, మారం రామస్వామి, ఎస్‌కె ఆదం, యార్లగడ్డ సాయిబాబా, పాండు నాయక్, నర్సింహ, వెంకటయ్య, బాబు, దేవరాజ్, జరీనా బేగం, సుజాత, మీన, సంధ్యారాణి, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలి : రావుల



బిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధులతో బేటి అయిన రావుల శ్రీధర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలకు వ్యతిరేకంగా జరిగే ప్రచారాలను తిప్పికొట్టాలని బిఆర్ఎస్ ఇంచార్జీ రావుల శ్రీదర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధులతో ఆయన బేటి అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లా దుతూ సోషల్ మీడియాలో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు. సిఎం కెసిఆర్ చేప దుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలను చిత్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ బిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు రఘుయాదవ్ మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



రఘుయాదవ్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మైనంపల్లి

**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** మౌలాలి డివిజన్ పరిధిలోని పివి కాలనీలో ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రఘుయాదవ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా గౌతమ్‌నగర్ డివిజన్ సంజయ్‌నగర్‌లో దేవీ నవరాత్రుల సందర్భంగా మండపంలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, జిఎన్‌వి సతీష్‌కుమార్, సంతోష్ రాందాస్, సిరిగిరి రాజు, కన్నెమల్ల నాగరాజు, సంపత్‌గౌడ్, ఫరీద్, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బొక్క సదానంద్‌రెడ్డి



మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న సదానంద్‌రెడ్డి

**సైదాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు బొక్క సదానంద్‌రెడ్డి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సదానంద్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే తన మిత్రులతో కలిసి బిఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుంటామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో చందు, మనీష్, హాకీమ్, అంజి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కార్తీక్‌రెడ్డి, ముద్ద పవన్ తదితరులు పాల్గొన్నారు. **బిఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్ బస్తీవాసులు...** చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ అంబేద్కర్ బస్తీ వాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. సూలబాబు, జంగయ్య, చందర్, మురళి, సుధాకర్, సురేష్, నవీన్‌తోపాటు పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముదుపు రాజిరెడ్డి, మల్లేష్‌గౌడ్, నరేష్, రాజు, జగదీష్, శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ వారి బ్రహ్మోత్సవాలు



శ్రీవారికి పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

**వనస్థలిపురం, అక్టోబరు 25 ప్రభాతవార్త :** జనప్రియ హోమ్స్‌లోని శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజున మహాపూర్ణాహుతి, ధ్వజారోహనం, ద్వాదశారాధనలు, సప్తావర్ణాలు, మాహదాశ్వీరాదం, ఋత్విక్ సన్మానం శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పి.వి.నర్సింహ్మారావు, మహేష్‌బాబు, సాంబశివరావు, పవన్‌కుమార్, నవీన్,శాంతశ్రీ,విజయలక్ష్మి, ప్రశాంతి, గీత, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## కళాభారతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులు

**వనస్థలిపురం, అక్టోబరు 25 ప్రభాతవార్త:** హయత్‌నగర్ డివిజన్ శారదానగర్ కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని కమ్యూనిటీ హాల్‌లో కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా అందంగా పేర్చిన బతుకమ్మలను గుర్తించి భాగ్యలక్ష్మి, జ్యోతి, విజయలక్ష్మిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాథరావు, సభ్యులు అరుణ్‌కుమార్, రఘురామయ్య, ప్రసన్నాంజనేయులు, కెవెల్. నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించాలని కెటిఆర్‌కు నేపాల్ రుద్రాక్షల అందజేత

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ విజయ ఢంకా మ్రోగించి మూడవ సారి అధికారంలోకి రావాలని ఆశిస్తూ నేపాల్ నుండి ప్రత్యేకంగా తెచ్చిన అరుదైన రుద్రాక్షలను మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ కార్పొరేటర్, మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ముద్దా పవన్‌కుమార్ రాష్ట్ర పురపాలక, ఐటి శాఖామాత్యులు కెటి రామారావుకు అందజేశారు. భవానీ దీక్షలో ఉన్న ముద్దా పవన్‌కుమార్ ప్రగతి భవన్‌కి వెళ్ళి కెటిఆర్‌ను కలిసి పవిత్ర రుద్రాక్షలను అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్, కెటిఆర్‌ల సారథ్యంలో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆశిస్తూ అరుదుగా లభించే రుద్రాక్షలను తెచ్చినట్లు తెలిపారు.

## ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



డిసిపికి జ్ఞాపికను అందజేస్తున్న చంద్రశేఖర్

**మలక్‌పేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని నార్త్ జోన్ డిసిపి చందనదీప్తి పేర్కొన్నారు. బేగంపేట ప్రకాష్‌నగర్‌లోని శ్రీ భూలక్ష్మి అమ్మవారి దేవాలయంలో జరిగిన దసరా ఉత్సవాలకు డిసిపి చందనదీప్తి, తిరుమల బ్యాంక్ ఛైర్మన్ నంగనూరి చంద్రశేఖర్ ముఖ్యఅతిథులుగా విచ్చేసిసారు. ఈ సందర్భంగా డిసిపి చందనకు చంద్రశేఖర్ జ్ఞాపికను అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ పండుగలను ప్రజలందరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కృంగిన మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేసి ప్రమాదాలను నివారించాలి : నవజీవన్‌రెడ్డి



మ్యాన్‌హోల్‌ను కృంగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, అక్టోబరు 25 ప్రభాతవార్త:** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో ట్రంక్‌లైన్ మ్యాన్‌హోల్ కృంగి రెండునెలలు అవుతున్నా దానికి మరమ్మతులు చేయకపోవడంపై కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు ఆయన బుధవారం కాలనీలో పర్యటించి మ్యాన్‌హోల్ కృంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు బాధ్యతారాహిత్యంగా పని చేస్తున్నారని, 2 నెలలుగా కాలనీలో వాహనదారులు, పాదచారులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయంతో ఉన్నారని, ఈ విషయంపై పలుమార్లు అధికారులతో మాట్లాడినా వారిలో చలనం లేకుండా పోయిందన్నారు. వెంటనే మరమ్మతు పనులను ప్రారంభించి సమస్యను పరిష్కరించి ప్రమాదాలను నివారించాలని సూచించారు.